# స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకు ది.04-03-2022 శుక్రవారం మధ్యాహ్నం గం.03-00 లకు విజయవాడ నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,
విజయవాడ, తేది: 04-03-2022. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/163- ది.09-02-2022 జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను మరియు ది.04-03-2022న జరిగిన స్థాయీ సంఘ ప్రత్యేక (బడ్జెట్) సమావేశపు తీర్మానమును ధృవపరచుట.

2/164- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన గుజ్జుల సరళాదేవి కళ్యాణమండప భవనమును లీజుకిచ్చుటకు ది.01-11-2017న ఈనాడు దినపత్రిక సిటీ ఎడిషన్ నందు ప్రచురించబడిన టెండరు-కం-బహిరంగ వేలము ప్రకటన ననుసరించి నిర్వహించిన టెండరు-కం-బహిరంగ వేలము నందు హెచ్చు మొత్తము రూ.6,13,600/-లు ఆఫర్ చేసినందున శ్రీమతి జి.వి.సాయిరాణి గారిని హెచ్చు టెండరుదారురాలిగా గుర్తించడమైనది. శ్రీమతి జి.వి.సాయిరాణి గారు EMDతో కలిపి రూ.3,06,800/-లు విజయవాడ నగరపాలక సంస్థకు చెల్లించియుండగా, స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.482, ది.08-03-2018 ద్వారా సంవత్సరపు అద్దె రూ.6,13,600/-లు మరియు అమలులో వున్న GST @18% చొప్పున రూ.1,10,448/-లు వెరశి సంవత్సరమునకు రూ.7,24,048/-లు చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు శ్రీమతి జి.వి.సాయిరాణి గారికి లీజుకిచ్చుటకు ఆమోదించినారు.

సదరు హెచ్చు టెండరుదారు ఇంకనూ చెల్లించవలసిన రూ.4,17,248/-లు చెల్లించిన యెడల లీజు ఉత్తర్వులు జారీ చేయబడునని నోటీసు ద్వారా తెలియజేయగా, శ్రీమతి జి.వి.సాయిరాణి వారి అర్జీ నందు గుజ్జుల సరళాదేవి కళ్యాణమండపమునకు హెచ్చు మొత్తములో రిపేర్లు గలవనియూ సదరు రిపేర్లు ఇంజనీరింగ్ విభాగము ద్వారా ఎస్టిమేషన్ చేయించి రిపేర్లకు అగు ఖర్చును వారే భరించుటకు సదరు మొత్తమును ఆఫీసు వారికి చెల్లించవలసిన లీజు అద్దె నుండి మినహాయించుకొనుటకు ఆమోదించవలసినదిగా కోరియున్నారు.

అందుపై, టెండరు షెడ్యూల్ లోని నిబంధనల ప్రకారము, శ్రీమతి జి.వి.సాయిరాణి, లీజుదారురాలు మరమ్మత్తులు కోరుతూ సంవత్సరపు లీజు మొత్తము చెల్లించనందున ఆమె పేర ఖరారైన టెండరును రద్దుచేసి లీజుదారురాలు చెల్లించిన మొత్తము అనగా రూ.3,06,800/-ల నుండి 50% మొత్తము అనగా రూ.1,53,400/-లు విజయవాడ నగరపాలక సంస్థ నిధులకు జమ చేయుటకు Rc.N4-126874/2011, ది.09-11-2020 ద్వారా ఉత్తర్వులు జారీ చేయడమైనది.

సదరు ఉత్తర్వులను పురస్కరించుకొని, శ్రీమతి జి.వి.సాయిరాణి గారు వారి అర్జీ నందు గుజ్జుల సరళాదేవి కళ్యాణమండపము రిపేర్లు తమ స్వంత ఖర్చులతో 6 నెలల కాలములో పూర్తి చేసి, ఆ తదుపరి నుండి నిర్వహించుటకు మరియు తను ఇంకనూ చెల్లించవలసిన లీజు మొత్తమును చెల్లించుటకు అనుమతించవలసినదిగా కోరియున్నారు.

తదుపరి శ్రీమతి జి.వి.సాయిరాణి ది.19-02-2022న గల తన అర్జీ నందు విజయవాడ నగరపాలక సంస్థ వారు సదరు కళ్యాణమండపము నందు అవసరమగు మరమ్మత్తులు చేపట్టినందున పని పూర్తి అయిన తదుపరి తనకు లీజుకు కేటాయించవలసినదిగా కోరుతూ తాను ఇంకనూ చెల్లించవలసిన లీజు అద్దె మొత్తమును చెల్లించగలనని కోరినారు.

అందుపై, శ్రీమతి జి.వి.సాయిరాణి పేరుపై ఖరారైన టెండరును రద్దుపరచుచూ జారీ చేసిన ఉత్తర్వులను ఉపసంహరించి, సదరు కళ్యాణమండపమునకు మరమ్మత్తులు పూర్తి అయిన తదుపరి నుండి నిర్వహించుటకు మరియు లీజుదారురాలు ఇంకనూ చెల్లించవలసిన లీజు మొత్తమును కట్టించుకొనుటకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.N4-126874/2011)

3/165- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ది.01-02-2022 నుండి ది.28-02-2022వ తేదీతో ముగియు కాలమునకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.
[Rc.E.O.A. No.1/96 (B2)]

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
స్థాయీ సంఘ చైర్ పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గార్లకు,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, అందరు అధికారులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,
,, కమీషనరు గారి టేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

**పుర పరిపాలనా శాఖ**

నుండి:
శ్రీ జి.చంద్రయ్య, బి.ఏ.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
గౌరవనీయులైన స్థాయీ సంఘు చైర్ పర్సన్
మరియు మేయరు గారికి
మరియు స్థాయీ సంఘు సభ్యులకు,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

**తేది: 04-03-2022**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘు సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.04-03-2022 శుక్రవారం మధ్యాహ్నం గం.03-00 లకు జరిగిన స్థాయీ సంఘు సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: గౌ. డిప్యూటీ మేయర్ గార్లకు,
అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు.

**ది.04-03-2022 శుక్రవారం మధ్యాహ్నం గం.3.00 లకు జరిగిన**

**స్థాయీ సంఘు సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1/163 | ధృవీకరించడమైనది. |
| 2/164 | ఆమోదించడమైనది. |
| 3/165 | రికార్డు చేయడమైనది. |

సం./-రాయన భాగ్యలక్ష్మి,
స్థాయీ సంఘు చైర్ పర్సన్ మరియు మేయర్,
విజయవాడ నగరపాలక సంస్థ,

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.